క్లుప్తంగా

ఎన్నికల కోడ్‌కు ముందే పనులు ప్రారంభించారు

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధి కొండ్రవీధిలో కొన్ని సంవత్సరాలుగా వేధిస్తున్న మురుగు కాలువ సమస్యను పరిష్కరిస్తూ కాలువ నిర్మాణం చేపట్టారు. అయితే దీనిపై కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను అధికారులు, స్థానికులు తీవ్రంగా ఖండించారు. వాస్తవానికి ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా ఫిబ్రవరి నెలలోనే కాలువ పనులు ప్రారంభించినట్లు మండల ఇంజినీరింగ్ అధికారి ఎస్.ఎల్.నాయుడుతో పాటు స్థానికులు వెల్లడించారు. కొన్ని సంవత్సరాలుగా వేధిస్తున్న మురుగు నిల్వలు, దోమల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా కాలువ నిర్మాణం చేయడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రంగస్థల కళాకారుడికి సన్మానం


రుద్రమూర్తిని సత్కరిస్తున్న కళా సంస్థ ప్రతినిధులు

పలాస: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం బాపూజీ కళామందిరంలో గురువారం ప్రముఖ కళాకారుడు, నాటక రచయిత, దర్శకుడు లండ రుద్రమూర్తికి సన్మానం చేశారు. నాలుగు రోజుల పాటు జరిగే అఖిల భారత నాటిక పోటీల సందర్భంగా ఆయనను నిర్వాహకులు సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు ఇప్పిలి శంకరశర్మ, కార్యదర్శి గుత్తు చిన్నారావుతో పాటు పలువురు కళాకారులు రుద్రమూర్తిని అభినందించారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి


జాబ్‌మేళాలో ప్రిన్సిపాల్ రబీన్‌కుమార్‌పాఢీ, కంపెనీ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రబీన్‌కుమార్‌పాఢీ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఫార్మాకంపెనీ ప్రతినిధులు గురువారం జాబ్‌మేళాను నిర్వహించారు. కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ ఫణిశాంక్ అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. 40 మంది అభ్యర్థులు హాజరవ్వగా ఐదుగురిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. అధ్యాపక సిబ్బంది శివ కుమార్, సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, దుర్యోధన, శ్రీనివాసరావు ఉన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించాలి


పారిశుద్ధ కార్మికులతో మాట్లాడుతున్న ఐ.వి.రమణ

సోంపేట: పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించాలని డీఎల్‌పీవో ఐ.వి.రమణ అన్నారు. సోంపేట, బారువ మేజర్ పంచాయతీ కార్యాలయాలను గురువారం పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. హాజరు పట్టిక, పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. ఈవో వరప్రసాద్, పంచాయతీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. బారువ మేజర్ పంచాయతీలో ఓటర్లు, బూత్ లెవల్ అధికారులతో ర్యాలీ, మానవహారం చేపట్టారు.

దాతల సాయంతో ఇంద్ర పుష్కరిణి పనులు


పనులు ప్రారంభిస్తున్న గ్రామపెద్దలు

టెక్కలి: కె.కొత్తూరు గ్రామంలోని కాశీ విశ్వేశ్వర ఆలయానికి ఆనుకుని ఉన్న ఇంద్ర పుష్కరిణి అభివృద్ధి పనులను దాతల సాయంతో గురువారం ప్రారంభించారు. సర్పంచ్ మొర్రి శంకర్ ఆధ్వర్యంలో దాతలు కోరాడ నాగభూషణ్, శ్రావణి దంపతుల సాయంతో పనులు చేస్తున్నారు. టెక్కలికి చెందిన షిర్డీసాయి చారిటబుల్ ట్రస్టు, శంకరవనం ఫౌండేషన్ చైర్మన్ దుక్క రమేష్‌రెడ్డి తనవంతు సాయంగా 25 వేల రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.దీప్తి, గ్రామ పెద్దలు బోళ్ల భాస్కరరావు, డి.సుభద్ర, మసేన్‌రెడ్డి, బొంగు బైరాగి, పావని, నీలాపు రామస్వామి, సుగ్గు దేవి, జల్లు సత్యం, ధర్మాన ప్రకాశ్, డి.భాస్కర్‌రావు, ఎం.ప్రసాద్, బి.ప్రసాద్, నాయుడు, కొండయ్య, మన్మథరావు, చిన్నాతో పాటు ఆలయ అర్చకుడు రామలింగయ్య, రమేష్‌శర్మ ఉన్నారు.

సంతోషిమాత హుండీ ఆదాయం లెక్కింపు

టెక్కలి: టెక్కలి పట్టణంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంతోషిమాత ఆలయంలోని హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఆలయ కార్య నిర్వాహణాధికారి వి.రాధాకృష్ణ పర్యవేక్షణలో చేపట్టిన లెక్కింపులో రూ.29,981 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ప్రగతి పథంలో దేవునల్తాడ

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చొరవతో చేకూరిన మౌలిక నదుపాయాలు

ఊరు మారింది

వజ్రపుకొత్తూరు:

దేవునల్తాడ.. మండల కేంద్రం వజ్రపుకొత్తూరుకు దూరంగా విసిరేసినట్లు ఉండే గ్రామం. టీడీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి దూరంగా ఉండేది. మురుగు కాలువుల్లేక ప్రజలు ఇబ్బంది పడేవారు. వేట కోసం మత్స్యకారులు సముద్ర తీరానికి వెళ్లేందుకు ఇసుక తిన్నెలపై నడిచి వెళ్లాల్సిన దుస్థితి. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత గ్రామ రూపురేఖలే మారిపోయాయి. ఇప్పుడు అభివృద్ధి పథంలో పయనిస్తోంది. దేవునల్తాడ ముద్దుబిడ్డ.. డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో గ్రామానికి మహర్దశ పట్టింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లేందుకు తీరం వరకూ సీసీ రహదారులు నిర్మించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తూనే మరో పక్క గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. రూ.1.83 కోట్లతో ప్రధాన వీధుల్లో సీసీ రహదారులు, సీసీ డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. రూ.40 లక్షల వ్యయంతో గ్రామ సచివాలయం, రూ.20 లక్షలతో వెల్‌నెస్ సెంటర్, రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం నిర్మించారు. నాడు -నేడు పథకంలో భాగంగా ఉన్నత పాఠశాలను రూ.1.30 కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవునల్తాడ పంచాయతీకి దత్తత గ్రామాలైన సూర్యమణిపురంలో రూ.40 లక్షలతో నూతనంగా పాఠశాల భవనం నిర్మాణం చేపట్టారు. చీపురుపల్లి గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రూ.30 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి పనులు పూర్తి చేశారు. డీబీటీ ద్వారా రూ. 19,45,13,529, నాన్ డీబీటీ పథకాల ద్వారా 23,78,76,187 రూపాయల లబ్ధి గ్రామానికి చేకూరింది.


బీచ్‌కు వెళ్లేందుకు నిర్మించిన సీసీ రహదారి

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	చేకూరిన లబ్ధి
జగనన్నఅమ్మ ఒడి	568	రూ.24,80,300
జగనన్న విద్యా దీవెన	262	రూ.38,03,880
జగనన్న వసతి దీవెన	220	రూ.23,40,390
వైఎస్సార్ రైతు భరోసా	332	రూ.15,10,3650
ఉచిత పంటల బీమా	168	రూ. 42,50,286
పంట రుణాల సున్నా వడ్డీ	127	రూ. 4,15,446
ఐస్ ఫుట్ సబ్సిడీ	08	రూ.32,280
మత్స్యకార భరోసా	644	రూ.1,29,80,000
పెన్షన్ కానుక	601	రూ.6,26,82,750
వైఎస్సార్ చేయూత	419	రూ.1,93,50,000
వైఎస్సార్ ఆసరా	959	రూ.2,90,49,530
వైఎస్సార్ సున్నా వడ్డీ	1137	రూ. 20,52,075
కల్యాణమస్తు	06	రూ.3,00,000
ఆరోగ్యశ్రీ	151	రూ.64,79,374
ఆరోగ్య ఆసరా	81	రూ.6,45,600
గృహ నిర్మాణ పథకం	68	రూ.69,97,987
వైఎస్సార్ బీమా	06	రూ.8,90,000
వాహనమిత్ర	19	రూ.6,60,000
జగనన్నచేదోడు	31	రూ.5,20,000
జగనన్నతోడు	133	రూ.61,281
మొత్తం		రూ.19,46,13,529
నాన్‌డీబీటీ		
ఇంటిస్థలాలు	168	రూ.1,82,50,000
జగనన్నవిద్యాకానుక	396	రూ.28,12,392
8వతరగతి ద్యార్థులకు ట్యాబ్‌లు	48	రూ.6,34,656
జగనన్నతోడురుణాలు	209	రూ.38,91,371
గోరుముద్ద	399	రూ.39,52,893
సంపూర్ణపోషణ	51	రూ.9,55,230
ఇంటింటికీ రేషన్	589	రూ.1,28,66,116
మొత్తం		రూ.23,78,76,187


రైతు భరోసా కేంద్రం


డి.చీపురుపల్లిలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్


ఆంజనేయ స్వామి గుడి నుంచి వెల్‌నెస్ సెంటర్ వరకు నిర్మించిన సీసీ రహదారి


సూర్యమణిపురంలో నిర్మించిన నూతన పాఠశాల

'తిత్లీ' పరిహారం బాధితులకు అందజేయాలి


మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: తిత్లీ తుఫాన్‌తో నష్టపోయిన వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.530 కోట్లను బాధితులకు అందజేయాలని ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి కె.మోహన్‌రావు, మండల అధ్యక్షుడు కె.బాలాజీ కోరారు. ఈ మేరకు బెండిలో గురువారం వారు మాట్లాడారు. 2018 అక్టోబర్ నెలలో తిత్లీ తుఫాన్ సృష్టించిన బీభత్సంతో కొబ్బరి, జీడి పంటలు నాశనమై వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా పరిహారం అందించి చేతులు దులుపుకోగా.. జీడి, పంటల పునఃరుద్ధరణకు ఎలాంటి చర్యలు చేపట్టలేకపోయిందని విమర్శించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రెట్టింపు పరిహారం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు నష్టపరిహారం విడుదల చేస్తూ సర్క్యులర్ జారీ చేసిందన్నారు. మండలంలో అర్హులైన సుమారు ఏడు వేల మంది బాధితులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదన్నారు. నాయకుడు ఆర్.నీలాచలం ఉన్నారు.

30న మండల సమావేశం

కంచిలి: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.నీరజ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అధ్యక్షతన ఆ రోజున స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని.. సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

టెక్కలి డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా రేపు

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 30వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జేకేసీ, జీఎంఆర్ రక్షా సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగి, 166 సెంటీమీటర్ల ఎత్తు కలిగిన అభ్యర్థుల కోసం సుమారు 60కు పైగా ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అలాగే డిప్లమో పూర్తి చేసిన మహిళలకు ఎంఎస్‌సీ కంపెనీలో టెక్నీషియన్లుగా పనిచేసేందుకు 20కు పైగా ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, 154 సెంటీమీటర్లు ఎత్తు, 50 కేజీల బరువు కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిర్భయంగా ఓటు వేద్దాం

- అవగాహన కార్యక్రమాల్లో వక్తలు


వజ్రపుకొత్తూరు రూరల్: దోకులపాడులో అవగాహన కల్పిస్తున్న అధికారులు


టెక్కలి: పరశురాంపురంలో మానవహారం చేస్తున్న మహిళలు



ఇచ్ఛాపురం రూరల్: ర్యాలీ చేస్తున్న మహిళలు


కాశీబుగ్గ: అవగాహన కార్యక్రమంలో ఎన్‌జీవో నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజాస్వామ్య వ్యవస్థలో వజ్రాయుధం లాంటి ఓటును నిర్భయంగా వినియోగించుకుందాం అంటూ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని గురువారం చేపట్టారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దోకులపాడు, నగరంపల్లి గ్రామాల్లో 'నీ ఓటు..నీ భవిష్యత్' కార్యక్రమం చేపట్టి ఓటు ప్రాధాన్యతను వివరించారు. ర్యాలీతో పాటు మానవహారం చేపట్టారు. వెలుగు ఏపీఎం జి.శ్రీనివాసరావు, సీసీలు మంగమ్మ.ధనలక్ష్మి, వీవోలు, సమైఖ్య సభ్యులు ఉన్నారు.

టెక్కలి: ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతని ఏపీఎం నారాయణరావు అన్నారు. పరశురాంపురం గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు విలువను తెలియజేస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ, మానవహారం చేపట్టారు.

ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి పంచాయతీలో వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై డ్వాక్రా మహిళలతో కలసి మానవహారం, ర్యాలీ చేపట్టారు. వీఆర్వో మద్దిలి నీలవేణి, మహిళలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని పలాస ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో సచివాలయ, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏపీఎన్జీవో అధ్యక్షుడు బోనెల గోపాల్, బీఎల్‌వోలు లావణ్యకుమార్, జగదీశ్వరరావు, శ్రవంతి, రోజా, వనజాక్షి, పానిల సుజాత, ఎన్జీవో నాయకుడు గిరి ఉన్నారు.

కవిటి: ఓటు వేయడమే ప్రజాస్వామ్యసాధానికి బలం చేకూరుస్తుందని ఏపీఎం కె.గోవింద్ అన్నారు. ఆర్.కరాపాడు, కొజ్జీరియా సచివాలయాల పరిధిలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లతో కలిసి చైతన్య ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు చైతన్యపరిచారు. పంచాయతీ కార్యదర్శి అబ్దులల్‌హక్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ప్రత్యేక అవసరాల పిల్లలకు వైద్య నిర్ధారణ పరీక్షలు


పిల్లలకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ విజయ్‌కుమార్

టెక్కలి రూరల్: స్థానిక భవిత కేంద్రం వద్ద గురువారం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు వైద్య నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్టేట్ అసిస్టెంట్ ఐఈ కో ఆర్డినేటర్ అమ్మినాయుడు మాట్లాడుతూ.. ఈ శిబిరం ద్వారా అర్హులైన పిల్లలకు నిర్ధారణ చేసి వారికి అవసరమైన ఉపకరణాలు పొందాలని సూచించారు. 18 ఏళ్లలోపు ప్రత్యేక అవసరాల పిల్లలకు అవసరమైన ఉపకరణాల గుర్తింపు కోసం టెక్కలి జిల్లా ఆస్పత్రి వైద్యులు విజయ్‌కుమార్, ప్రసన్న కుమారి, వెంకటరాజేష్, సత్యసాయి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరు మండలాల నుంచి 96 మంది పిల్లలకు ఉపకరణాలు అవసరమని గుర్తించారు. జిల్లా సహిత విద్య ఉప సమన్వయకర్త ఉమా, టెక్కలి మండల విద్యాశాఖాధికారులు డి.తులసీరావు, చిన్నారావు, ఆరు మండలాల ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.

తీరిన మంచినీటి కష్టాలు

నందిగాం: మండల కేంద్రంలోని గణేష్ కాలనీలో మంచినీటి సమస్య ఎట్టకేలకు తీరింది. వేసవిలో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, ఉన్న పైపు లైన్ల నుంచి నీరు రావడం లేదని కాలనీకు చెందిన మహిళల విజ్ఞప్తి మేరకు స్థానిక సర్పంచ్ జడ్యాడ రమణమ్మ స్పందించి గణేష్ ఆలయం వద్ద ఉన్న బోరు నుంచి ప్రతి వీధికి పైపు లైన్లు ఏర్పాటు చేసి మంచినీరు అందించారు. నీటి కష్టాలు తీర్చినందుకు మహిళలు ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి ప్రతిష్ఠామహోత్సవాలు

సోంపేట: సోంపేట పట్టణంలో రమాలక్ష్మీసమేత సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రతిష్ఠామమహోత్సవం పూజా కార్యక్రమాలు మూడోరోజైన గురువారం ఘనంగా జరిగాయి. స్వామి వారి విగ్రహాలకు ధాన్యాదివాసం నిర్వహించి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. స్వామి మాలధారులు పూజల్లో పాల్గొన్నారు. విద్యుదీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సోంపేట, పరిసర గ్రామాల భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కొత్తమ్మతల్లి గుడి ప్రతిష్ఠ

కోటబొమ్మాళి: చీపుర్లపాడు గ్రామంలో కొత్తగా నిర్మించిన కొత్తమ్మతల్లి గుడి ప్రతిష్ఠ కార్యక్రమం సర్పంచ్ నేతింటి అప్పలస్వామి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఊరేగింపు చేపట్టారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బెండిగేటు వంతెనపై స్తంభించిన ట్రాఫిక్


వంతెనపై నిలిచిపోయిన వాహనాలు

కాశీబుగ్గ: పలాస మండలం గరుడఖండి నుంచి బెండిగేటు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి వంతెనపై గురువారం ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇరుకైన వంతెన కావడంతో ఒకే సారి వాహనాల తాకిడితో వాహణశ్రేణి నిలిచిపోయింది. దీంతో కొద్ది సమయం ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

ఫారం పాండ్స్‌తో నీటి నిల్వలు

వజ్రపుకొత్తూరు: ఫారం పాండ్స్‌తో నీటి నిల్వలు పెంచి రైతులకు మేలు చేస్తున్నట్లు ఉపాధి హామీ పథకం ఏపీవో కేశవరావు అన్నారు. చినవంక పంచాయతీలో చేపట్టిన ఫారం పాండ్స్ పనులను గురువారం పరిశీలించారు. 92 మందితో రూ.60 వేలు వరకు ఖర్చు చేసి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వేసవి నేపథ్యంలో ఉపాధి పనులు వద్ద వేతనదారుల కోసం మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

ఫ్యాన్‌కు ఓటు..అభివృద్ధికి చోటు

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు


కంచిలి: ప్రచారంలో పేరాడ రమేష్, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి తదితరులు


సంతబొమ్మాళి: మహిళలతో మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్


సంతబొమ్మాళి: కూరగాయల వ్యాపారితో దువ్వాడ శ్రీనివాస్ మాటామంతీ..

సంతబొమ్మాళి: గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని నాయకులు కోరారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులు చేపట్టారు. సంతబొమ్మాళిలో రెండో రోజు కూడా టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రచారాన్ని చేపట్టారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను దీవించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ కె.లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు దూబ లక్ష్మి, సిమమ్మ రవణమ్మ ఉన్నారు.

కంచిలి: పెద్దకొజ్జిరియా, జాడుపూడి, పెద్దశ్రీరాంపురం, మకరాంపురం, కొల్లూరు, చిన్నకొజ్జిరియా, తలతంపర, మండపల్లి, భైరిపురం, పోలేరు, డిజిపురం, ఎక్కల, మఠంసరియాపల్లి గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యేగా పిరియా విజయ, ఎంపీగా పేరాడ తిలక్‌ల విజయానికి కృషి చేయాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఎంపీ అభ్యర్థి తిలక్ సోదరుడు పేరాడ రమేష్ పాల్గొన్నారు.

పలాస: పలాస నియోజకవర్గంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌కు గెలిపించాలని నాయకులు కోరారు. పైల చిట్టిబాబు, ఉంగ సాయిక్రిష్ణ, దువ్వాడ రవి, చింతాడ మాధవరావు, బమ్మిడి దుర్యోధనరావు ఉన్నారు.

టెక్కలి: సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లి అజయ్‌కుమార్ అన్నారు. నరసింగపల్లి పంచాయతీ జగన్నాథపురంలో ఎన్నికల ప్రచారం చేశారు. జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, సర్పంచ్ ఆర్.జయమోహన్, నాయకులు ఎం.భాస్కర్, మధు ఉన్నారు.

అభివృద్ధికి అవకాశమివ్వండి

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ కోరారు. బిర్లంగి, బి.తోటూరు, పైదాలపుట్టుగ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, జేసీఎస్ అధ్యక్షుడు ఆశి పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: అక్కయ్యవలస పంచాయతీలో మండల పార్టీ కన్వీనర్ నూక సత్యారాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య తదితరులు ఎన్నికల ప్రచారం చేశారు. సర్పంచ్ సుంకరి జనార్దన, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్ ఉన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ నాలుగో వార్డులో కౌన్సిలర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మీసాల సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యేగా సీదిరి అప్పలరాజు, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ప్రశాంతినగర్ కాలనీలో కూడా ప్రచారం చేపట్టారు. పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, ముఖ్య నాయకులు గౌరీ త్యాడి, బల్ల శ్రీనివాస్ ఉన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గ్రామంలో పార్టీ నాయకులు లండ రామలింగం ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. పార్టీ అభ్యర్థి సీదిరి అప్పలరాజును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు కోడ సోమేశ్వరరావు, తిర్రి రాజారావు, జోగి అప్పారావు, కర్రి తిరుపతి ఉన్నారు.


పలాస: లొద్దబద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు


టెక్కలి: జగన్నాథపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఇచ్ఛాపురం రూరల్: బిర్లంగిలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ


కోటబొమ్మాళి: అక్కయ్యవలసలో ప్రచారం చేస్తున్న నాయకులు


కాశీబుగ్గ: ప్రచారం చేస్తున్న నాయకులు


వజ్రపుకొత్తూరు రూరల్: ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు